# బహుజనుల హక్కుల రక్షణ కై ఉద్యమిద్దాం

**భీమ్ ఆర్మీ ఆవిర్భావ సభలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుల వనం మహేందర్**




వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 21: భీమ్ ఆర్మీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ 9 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ మాట్లాడుతూ భీమ్ ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్రములో దళిత బహుజన, గిరిజన ,ముస్లిం మైనార్టీ హక్కుల రక్షణ కోసం ఉద్యమిద్దాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2015 జులై 21 న న్యాయ కళాశాలలో దళిత విద్యార్థుల పట్ల అగ్రవర్ణ కుల విద్యార్థులు అవలంబిస్తున్న తీరును చూసి ఆ కుల వివక్షకు వ్యతిరేకంగా వారికి ఎదురొడ్డి పోరాడిన నటి న్యాయ విద్యార్థులు చంద్ర శేఖర్ ఆజాద్ ,వినయ్ రతన్ సింగ్,సతీష్ కుమార్ లు కలిసి నాడు భీమ్ ఆర్మీ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. నాటి నుండి దళితల ఆత్మగౌరవాన్నీ నిలబెట్టడం కోసం ,దళిత మైనార్టీలు హక్కుల రక్షణ కోసం నేటి వరకు ఉద్యమిస్తూ అనేక పోరాటాలకు పిలుపునిచ్చి,అనేక విజయాలు సాధించిన చరిత్ర భీమ్ ఆర్మీకి ఉందని అన్నారు.స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా దళిత బహుజన మైనార్టీలు సామాజిక, ఆర్థిక,రాజకీయా అణిచివేతకు గురివుతున్నారని,ఆ అంతటికీ రాజ్యాధికారం చేతిలో లేక పోవటమే కారణం అని ఆ రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తే తప్ప ఈ అణిచివేతకు అరికట్టలేము అని అన్నారు.భీమ్ ఆర్మీ నిరంతరం ప్రజ పోరాటాలు చేస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలను రాజ్యాధికారాన్ని అందించే దిశగా ఉద్యమిస్తోంది అని అన్నారు.భీమ్ ఆర్మీ ఉద్యమాల్లో విద్యార్థి యువకులు ,మేధావులు బడుగు బలహీనర్గాల వారంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భీమ్ ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్, వినయ్ రథన్ సింగ్ అదేశాల మేరకు భీమ్ అర్మీ అనుబంధ పార్టీ అయిన ఆజాద్ సమాజ్ పార్టీ ( కన్షిరం) సభ్యత కార్యక్రమం నీ రాష్ట్రంలో మెదటి సారిగా సిరిసిల్ల జిల్లా కేంద్రం లో ప్రారంభించడం జరిగిందని అన్నారు.రానున్న రోజుల్లో ఆజాద్ సమాజ్ పార్టీ అన్ని ఎన్నికలో పోటీ చేస్తుంది అని తెలిపారు.విధి పోరాటాల నుండి నేడు పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయిన చంద్ర శేఖర్ ఆజాద్ భారత రాజ్యాంగాన్ని రక్షించే దిశగా బహుజనుల గొంతుకై బహుజనుల పక్షాన ప్రశ్నిస్తాడని అన్నారు.. ఈ కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నాయకులు మంకలి నవీన్,అక్కనపెల్లి శేఖర్, నిషాలు,రాంజీ, దినేష్, ప్రదీప్. అరుణ్, సాగర్, రాజు, మహిపాల్, ప్రకాశ్, తదితరుల పాల్గోన్నారు.

## లోతట్టు ప్రాంతాలను నాలాల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా..



వరంగల్ జూలై 21 (వాయిస్ టుడే) శనివారం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపధ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఆదివారం నాడు వరంగల్ నగరంలోని ఫాదర్ కొలంబో. ఎన్ ఎన్ నగర్. బొంది వాగు. సంతోష్ మాత గుడి బ్యాక్ సైడ్. పోతన నగర్. దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతాలను పరిశీలించి భారీ వర్షాల దృష్టా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏమర్జెన్సీ బృందలు నిత్యం అప్రమత్తం ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లు, అధికారులను ఆదేశించారు.

## నష్ట పోయిన బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



తొర్రూర్ జూలై 21 వాయిస్ టూడే: గత మూడు రోజులు గా పడుతున్న వర్షాల కు నష్ట పోయిన బాధితుల ను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలు గా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.పాలకుర్తి ఎంఎల్ఎ యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జ్ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు మండలం లోని దుబ్బ తండ, గ్రామ పంచాయితీ లోని సోమ్లా తండా లో గత మూడు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాల కు కూలి పోయిన జాటోత్ పాండు ఇల్లు ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,వర్షాల కు నష్ట పోయిన బాధితుల ను ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి దృష్టి కి తీసుక వెళ్లి నష్ట పరిహారం అందే విధం గా కృషి చేస్తామన్నారు.ప్రభుత్వం తరపున తక్షణమే ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని తెలియ జేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ యువ జన నాయకులు,పుప్పాల.మధుకుమార్,గ్రామ పార్టీ అధ్యక్షుడు లింబనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయ దారుడు అరెస్ట్

వరంగల్ (వాయిస్ టుడే) జూలై 21 ఇంతే జారుగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రామా టాకీస్ వద్ద ఆదివారం నాడు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి వెంకన్న సిబ్బంది రవీందర్ రెడ్డి, బి శివకృష్ణ మరియు జి ఉపేందర్ లతో జంక్షన్ దగ్గర పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా బైక్ దగ్గర నిలబడి తన చేతిలో గోధుమ రంగు ప్యాకెట్ తీసుకొని పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించగా అతని పేరు బొల్లి శశిధర్ కాశిబుగ్గ అని చెప్పి తన దగ్గర గంజాయి ఉంది అని తెలుపగా వెంటనే ఎస్ఐ ఇద్దరు మున్సిపల్ ఆఫీసర్లను పంచులుగా పిలిపించి విచారించగా తన పేరు బొల్ల శశిధర్ కాశి బుగ్గ అని తెలిపాడు అతని దగ్గర నుండి 10,700 రూపాయల విలువ గల 430 గ్రాముల గంజాయి మరియు మోటార్ సైకిల్ మరియు సెల్ ఫోన్ సీజ్ చేసి అతని రిమాండ్ కి పంపడం జరుగుతుందని సి ఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారు తల్లిదండ్రులు తప్పనిసరిగా వారు ఎక్కడికి వెళ్తున్నారు ఎవరితో మాట్లాడుతున్నారు వారిపై దృష్టి పెట్టాలి అని పోలీస్ తరఫున కోరడం జరుగుతుంది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా ఇలా మాదక ద్రవ్యాలు సేవించడం కానీ నిల్వ ఉంచుకోవడం గాని అక్రమ రవాణా గాని చేయడం చేస్తే 8712584473 ఈ నెంబర్ కి సమాచారం ఇస్తే వారికి నగదు పురస్కారం ఇవ్వబడుతుంది మరియు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపినారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

తొర్రూర్ జూలై 21 వాయిస్ టూడే: తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లో ఓంకార నిలయం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సాయి సంతోషి మందిరం లో బాబా మందిర నిర్వహణ కమిటీ ఆధ్వర్యం లో ఆదివారం గురు పౌర్ణమి వేడుక లు ఘనం గా నిర్వహించారు. బాబా మూలవిరాట్టు కు ఉదయం సుప్రభాతం, పంచామృతాల అభిషేకం, ఉదయం మధ్యాహ్నం సాయంత్రం రాత్రి ప్రత్యేక హారతులు,సహస్ర నామర్చనల ను భక్తుల చే ప్రత్యేక గోత్ర నామార్చనలు ఆలయ పూజారి రేణుకుంట్ల శివ చేశారు.రాత్రి భజన, బాబా కు పల్లకి సేవ లను భక్తి శ్రద్దల తో నిర్వహించారు.అనంతరం సాయి భక్త కమిటి వారు సుమారు 300 మంది కి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమం లో ఆలయం నిర్వాహకులు తమ్మెర శారద, గుమ్మడవెల్లి శ్రీను,నాగశివ ప్రసాద్,తమ్మెర రామారావు,ఇ రాంబాబు తమ్మి రమేష్ అన్న ప్రసాద వితరణ లో వనమాల జయప్రకాశ్,పెర్నా ప్రదీప్ కుమార్ జలగం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య పట్టణ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం






**అధ్యక్షుడు గుండా ప్రకాష్‌రావుపై పలు ఆరోపణలు.**

**నిరసన వ్యక్తం చేసిన సభ్యులు**

వరంగల్ జూలై 21 (వాయిస్ టుడే) వరంగల్ నగరంలోని ఆర్యవైశ్య సత్రంలో ఆదివారం ఆర్యవైశ్య పట్టణ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం పెద్ద మనుషుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు గోల్డెన్ వాసవి గంగాదేవి పల్లి మరియు బొల్లి కుంట ఫేస్ 1 ఫేస్ 2 లో సభ్యులు ఈ సమావేశం ను నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ప్రస్తుత అధ్యక్షుడు గుండా ప్రకాష్ రావు మ్యూచువల్ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించలేదనీ ఎటువంటి సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. అంతేకాకుండా సొసైటీ కీ సంబంధించిన లావాదేవీలను కూడా సభ్యులకు తెలియజేయలేదు అని తెలిపారు. ఐదుగురుతో ఏర్పడినటు వంటి కమిటీ అతి త్వరలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు. అంతేకాకుండా బొల్లికుంట వద్ద గల ఫేస్ 2 లో డబ్బులు కట్టిన వారికీ రిజిస్ట్రేషన్ చేయించకపోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేకాకుండా బొల్లి కుంట ఫేస్ వన్ ,గోల్డెన్ వాసవి సిటీ మరియాపురం లో ఎటువంటి అభివృద్ధి పనులు మౌళిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో అక్కడ నివాసాలు ఏర్పరచుకోవడానికి అనువైనటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లి కుంట ఫేస్ వన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కొందరు తమకు రిజిస్ట్రేషన్ లో ఉన్న విధంగా కాకుండా తక్కువ స్థలం ఉండడ%శీ% తో జరిగిన మోసానికి నిరసన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం జరగాలని కోరారు. అంతేకాకుండా కూడా నిబంధన ప్రకారం మార్ట్ గేజ్ లో ఉన్న ప్లాట ను కూడా అధ్యక్షుడు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించినట్లు పలువురు బాధితులు ఆరోపణలు చేశారు. అంతే కాకుండా సొసైటీ డబ్బులను దారి మళ్లించి తన స్వంతనికీ వాడు కొన్నట్లు ఆరోపణలు చేశారు అధ్యక్షుడు సొసైటీ ని పూర్తి గా భ్రష్టు పట్టించడని అధ్యక్షునీ తీరుపై కలెక్టర్ మరియు సి పి ద్రుష్టి కీ తీసుకు వెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో 250 మంది పైగా సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. త్వరలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఫైమన్ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమం లో వేణు శెట్టి సదా కుమార్, రవ్వ ఓం ప్రకాష్, గుండా సంతోష్ కుమార్, కూరగాయల రవీందర్, నిర్మల, కళా రాజేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తోట పూర్ణచందర్, యాద వేణుగోపాల్, యాద విద్యాసాగర్, త్రిపురాధి రాణి, చందుపట్ల మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసిన యువకులు



వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 21:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన అంకం విజయ్, ఎల్లారెడ్డిపేట కు చెందిన బీపేట ప్రశాంత్ కుమార్ లు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో ని బ్లడ్ బ్యాంక్ లో "ఓ"పాజిటివ్ రక్తాన్ని ఆసుపత్రి కీ వెళ్లి రక్తదానం చేశారు.ఓ మహిళా కు అత్యవసరంగా సర్జరీ కీ "ఓ"పాజిటివ్ రక్తం అవసరం ఉండగా వారు వెళ్లి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరం ఉన్న రక్తదానం చేయడానికి ముందుకు రక్తదాతలు ముందుకు రావాల్సింది గా కోరారు.రక్తదానం చేసిన వీరిని పలువురు అభినందించారు.ఎవరికైన "ఓ" పాజిటివ్ రక్తం అవసరం ఉన్న వారు ఎప్పుడైనా తన ఫోన్ నెం. 7981074373 ని సంప్రదించాలని అంకం విజయ్ తెలిపారు.

## కేకే దృష్టికీ ఎల్లారెడ్డిపేటలో గల పలు సమస్యలు



వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 21:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి లో ని పల్లె దవాఖానా కు చుట్టూ ప్రహరీ గోడ,బోర్ మోటార్ కావాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్ వాడీ కేంద్రం లు రెండు నిర్మించడం జరిగిందని అందులో విద్యార్థులకు మూత్రశాలలు అందుబాటులో లేక పోవడంతో రెండు అంగన్ వాడీ కేంద్రంలు గ్రామ పంచాయతీ పక్కన గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్నాయని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు మూత్రశాలలు నిర్మిస్తే అక్కడికి మార్చవచ్చని స్థానిక మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ పనుల అంచనాలు తయారు చేయాలనీ మీ వద్దకు ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ వస్తాడని ప్రతిపాదనలు తయారుచేయాలని సంబందిత అధికారులకు కేకే మహేందర్ రెడ్డి సూచించారు.




## రైతు సమస్యలపై సాధన సమితి సమావేశం..!

పెద్దపల్లి జిల్లా: జూలై. 21 (వాయిస్ టుడే) గోదావరిఖని: తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన రైతు సదస్సు కు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఓ, యు ప్రొఫెసర్ కాశీం హాజరయ్యారు మాట్లాడుతూ రైతులు భూమి నుండి తొలగిపోయేలా మొదటి నుండి ప్రత్యేకంగా ప్రయత్నాలు జరిగాయనిభూమి మీద సంపద మీద పెత్తనం వహిండం కోసం సామ్రాజ్య వాదులు ఎత్తులు వేయడం లో భాగంగానే %ఔెూ% లాంటి సంస్థలు ఏర్పాటు కాబడ్డాయని అన్నారు .తెలంగాణ ఉద్యమకారులు భారత్ బచావో వ్యవస్థాపకులు గాదే ఇన్నయ్య , పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభంలో పడడానికి పాలకులే కారణం అని అన్నారు దిగుమతులు మీద ఆంక్షలు మరియు ప్రపంచ బ్యాంకు ఒప్పందం నుండి బయట పడాలని సూచించారు కార్పొరేట్ సంస్థలకు 16లక్షల కోట్లు మాఫీ చేయకపోవడం ఆ చిన్నపాటి రుణాల విషయంలోపాలకులు తాత్సారం చేయడం సరికాదని అన్నారు మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుపతయ్య మద్దతు ధర అమలు అంశం పై ప్రసంగించారు. ఈ కార్ర్యమంలో దళిత లిబరేషన్ ఫ్రెండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ , కవి రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్లు , దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజా రత్నం , టీజేఏసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వెంకట మల్లయ్య, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా బాధ్యులు గంగారెడ్డి , పౌర హక్కుల సంఘం నాయకులు మాదన కుమారస్వామి, శ్రీపతి గోపాల్ , ప్రజా ఫ్రంట్ నాయకులు గాండ్ల మల్లేశం, కొమురయ్య, విప్లవ రచయితల సంఘం నాయకులు బాలస్వామి రాజయ్య , సామాజిక నాయకులు ఎరుకల రాజన్న ఏఐటీయూసీ మద్దెల దినేష్, రమేష్ సమతా సైనిక దళ్ నాయకులు చీదురు వసంతరావు చీమల ఆనంద్, ఛందనగిరి శివ ప్రసాద్, దూట రాజు, రైతులు, కార్మికులు, కర్షకులు తదితరులు పాల్గొన్నారు

## బాకీ అడిగినందుకే మహిళను హత్య

**ముత్తారంలో ఇంట్లో చంపి గొనసంచిలో మూటకట్టి బావిలో వేశారు..**

**హత్యలో పాల్గొన్న ముగ్గురు అరెస్ట్..**



పెద్దపెల్లి జిల్లా: జూలై. 21 (వాయిస్ టుడే) గోదావరిఖని: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో గత నెల 8వ తేదీన బావిలో మూటలో దొరికిన మహిళ అప్పు అడిగినందుకే మహిళను హత్య చేశారని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మంథని పోలీస్ స్టేషన్ లో సమావేశంలో మంథని సీఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూధన్ రావులతో కలిసి నిందితుల వివరాలను తెలిపారు. ఈ నెల 5వ తేదీన ముత్తారంకు చెందిన అమ్ము రజీత అలియస్ లావాణ్య తన ఇంటి సమీపంలో ని పెరక రాజేశ్వరి (65) వద్ద అప్పు లక్ష 50 వేలు అప్పు తీసుకుందని, రాజేశ్వరి తరుచూ అప్పుడబ్బులు ఇవ్వమని అడిగినందుకు ఆగ్రహంతో 8వ తేదీన అప్పు ఇస్తానని రాజేశ్వరిని ఇంటికి పిలిచిన లావణ్య మరో వ్యక్తి కుక్కముడి తిరుపతితో పాటు భర్త రవి అలియాస్ రమేష్ తో కలిసి ఇంట్లో గొంతు నులిమి చంపి అదే రాత్రి గొనసంచిలో మూటకట్టి బావిలో పారుపల్లికి వేళ్లే వ్యవసాయ బావిలో వేశారన్నారు. హత్యలో పాల్గొన్న ముగ్గురిని శనివారం ఉదయం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మధుసూధన్ రావు లు అరెస్ట్ చేశారని తెలిపారు. అప్పు ఇచ్చిన రాజేశ్వరి తమను తరచుగా డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులు పెట్టేదని, అందుకే ఆమెను హత్య చేసి రాజేశ్వరి ఒంటి పై ఉన్న బంగారం తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందుతులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చుమన్నారు. హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్ఐ లతో పాటు కానిస్టేబుల్స్ దుబాసి రమేష్, బాలగాని కిరణ్ లను ఏసీపీ అభినందించారు.